# అధికలోడ్ తో ప్రమాదకరంగా వెళ్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలి

- దుమ్ము ధూళితో నిత్యం ప్రమాదాలే
- ప్రమాదాలు జరిగితేనే అధికారులు మేల్కొంటారా?
- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- రవాణా శాఖ సూపరిండెంట్ కు సీపీఎం ప్రతినిధి బృందం వినతిపత్రం




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 4 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో అధిక లోడ్ తో వెళ్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, దుమ్ము ధూళితో నిత్యం ప్రమాదాలే జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మంగళవారం కందిలోని ఆర్టీఏ కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీకాంత్ కు సీపీఎం ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జిల్లాలో 131 క్వారీలు, 178 క్రషర్ల ద్వారా వేలాది వాహనాల ద్వారా రోజుకు హైదరాబాద్ పాటు వివిధ ప్రాంతాలకు కంకర, రాతిపొడి, చిప్సు తరలిస్తున్నారన్నారు. నిబంధనలకు విరద్దంగా భారీ వాహణాల్లో తరలించడం వల్ల జిల్లాలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనేక రోడ్లు పాడవుతున్నాయి, దుమ్మిదూలీతో ప్రజల అనారోగ్యాలు పాడవుతున్నాయన్నారు. లక్డారంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ ప్రణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారన్నారు. విచ్చలవిడిగా తిరుగుతున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకుని, ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగితేనే అధికారులు హడావిడి కాకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కృష్ణ, నాయకులు బాగారెడ్డి, లక్ష్మణ్, లక్డారం రైతులు బి.ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్ తో వెళ్తున్న 14 టిప్పర్లపై కేసులు నమోదు



**పటాన్ చెరు, నవంబర్ 4, (సిరి న్యూస్):** పటాన్ చెరు ఆర్ టీ ఏ అధికారులు ముత్తంగి, సుల్తాన్ పూర్ లలో మంగళ వారం ఆకస్మిక తనిఖీ లు చేపట్టారు. ఈ సమయంలో టిప్పర్ వాహనాలను తనిఖీ చేశారు. చేవెళ్ల బస్సు ప్రమాదం నేపథ్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ఓవర్ లోడ్ తో కంకర, డస్ట్ ల తో వెళ్తున్న 14 టిప్పర్లను గుర్తించి కేసులు నమోదు చేశారు. ఆర్ టీ ఏ విజయరావు మాట్లాడుతూ... 25 టన్నుల పరిమితి గల టిప్పర్లు 35 టన్నులు, 10 టన్నుల పరిమితి గల టిప్పర్లు 20 టన్నుల వరకు లోడ్ తో వెళ్తున్నట్లు గమనించి నట్లు చెప్పారు. ఓవర్ లోడ్ తో వెళ్లే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన కొండపూర్ నాయకులు

**కొండాపూర్, నవంబర్ 04(సిరి న్యూస్)**కొండాపూర్ మండలం మాజీ జేపీటీసీ పాండురంగం ఆధ్వర్యంలో మల్లేపల్లి గ్రామ బీ.ఆర్.ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీశ్ రావు గారిని కలవడం జరిగింది. కార్యక్రమంలో చింత సాయినాథ్, పట్నం మాణిక్యం, కొత్తగడి నరేందర్ (Ex AMC డైరెక్టర్), జగదీశ్వర్ (Ex సర్పంచ్ మల్లేపల్లి), రాందాస్ (Ex ఎంపీటీసీ మల్లేపల్లి), లింగారెడ్డి (బీ ర్ ఎస్ నాయకులు) బీ.సీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి పాల్గోనడం జరిగింది.

# విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజ నరసింహ ఇల్లు ముట్టడి



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 4 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, టీ రాజేష్ ఉన్నారు మంగళవారం ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి, 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టీ.అర్జున్, జిల్లా కమిటీ ప్రమోద్, మధు, రాఘవేంద్ర, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



# మామిడి తోటలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలు?

## రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఏ నిర్మల, డాక్టర్ కే అరుణ

**అందోల్ నవంబర్ 4 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ పోతిరెడ్డిపల్లి, సంగుపేట గ్రామాలలో మామిడి తోటను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఏ నిర్మల మరియు డాక్టర్ కే అరుణ పరిశీలించారు. ఈ మాసంలో మామిడి తోటలో ముఖ్యంగా పాటించాల్సిన యజమాన్యం పద్ధతులు రైతులకు తెలియజేశారు. ప్రధానంగా యాజమాన్యం చేయవలసిన పద్ధతులు మరియు ముందస్తు జాగ్రత్తలు సూచించారు. రైతులకు ఇన్పుట్ డిస్ట్రిబ్యూషన్ సంబంధించిన రసాయన మందులు, పోషక ఎరువుల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో రైతుల నారాయణ, లక్ష్మణ్, పోచయ్య, టి ఆర్ వి కే ప్రొఫెషనల్ వై పీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవానంద స్వామి ఆశ్రమ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 4 (సిరి న్యూస్):** సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో మాధవానంద స్వామి ఆశ్రమ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని, రామ్ మందిర్ లో మాధవనంద స్వామి భక్తులతో సత్సంగ్ చేసేందుకు, భక్తులను కలిసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని రామ్ నగర్ భజన మండలికి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. రామ్ మందిర్ ఆలయంలో ఆశ్రమం నీటి అవసరాలు తీర్చేలా తక్షణమే బోర్ వేయించి నీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలని సూచించారు. మాదవానంద స్వామితో కల్సి రామ్ మందిర్ లో ఆశ్రమ పరిసరాలను పరిశీలించి భజన మండలి సభ్యులకు జగ్గారెడ్డి పలు సూచనలు చేసారు. ఆశ్రమంలో నిర్వహించే పూజ కార్యక్రమాలకు అనుకూలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు.



